షణ్ముఖి
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 7 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# లబ్ధిదారులతో సీఎం రేవంత్ సహపంక్తి భోజనం

- సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.
- 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు సీఎం రేవంత్.
- భూరం శ్రీనివాసరావు అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు
- ముందుగా రేవంత్ రెడ్డికి స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జిల్లాలోని సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పలు కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలు సహపంక్తి భోజనాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా సారపాకలో రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. లబ్ధిదారుడి కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులసమ్మను ఆరా తీశారు సీఎం. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని సీఎం రేవంత్ కు చెప్పిన తులసమ్మ.. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసింది. 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు సీఎం రేవంత్. తమకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో సంతోషకరంగా ఉందని తులసమ్మ - మిగతా2లో



## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతా

- గోదావరి, కృష్ణా జలాల వివాదంపై ఈనెల 15నుంచి విచారణ జరపనున్న నేపథ్యంలో న్యాయ బృందానికి పూర్తి సహకారం అందిస్తాం
- కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గత నెలలో మూడు రోజుల పాటు విచారణ జరిపిన సంగతి తెలిసిందే.
- జల వివాదాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక సమీక్ష

హైదరాబాద్

జల వివాదాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులు, సీనియర్ లాయర్లతో ఆయన చర్చించారు. గోదావరి, కృష్ణా జలాల వివాదంపై ఈనెల 15నుంచి విచారణ జరపనున్న నేపథ్యంలో న్యాయ బృందానికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతానని ఆయన చెప్పారు. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గత నెలలో మూడు రోజుల పాటు విచారణ - మిగతా2లో

## బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం

- బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్
- దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా?
- మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల
- రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్.
- కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి
- అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం
- ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం.



హైదరాబాద్

కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.' దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా? ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది నోటికొచ్చింది - మిగతా2లో



## కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక

- బీజేపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని
- దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం
- దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారు
- ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోంది
- లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించాం

## మా పోరాటం ఇంకా ముగియలేదు

- కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ బహిరంగ లేఖ
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతం
- పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు
- వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనం

హైదరాబాద్

భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు - మిగతా2లో



## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు..



- స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోంది
- గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చాం
- రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం"
- "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



- ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు
- గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది.
- నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నిక
- మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం.

# మా పోరాటం ఇంకా ముగియలేదు..

-మొదటిపేజీ తరువాయి

400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతమని, పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థి–ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్ట్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను కేటీఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు



ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని కేటీఆర్ తన లేఖలో తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని, ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మా పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు వెంటనే ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా..?

**సూర్యాపేట :** కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఏఐకు ముడిపెట్టడం హాస్యాస్పదమని.. నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో ఆయన మాట్లాడినట్లు ప్రకటనలో వచ్చిన విషయాలపై జగదీష్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్ తీరు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా వుందని.. అసలు అది సీఎం స్థాయిలో జరగాల్సిన రివ్యూలా లేదని ఏద్దేవా చేశారు. సీఎం తీరుకు సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నరన్నారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదిని హితువు పలికారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడం రేవంత్ పనిగా పెట్టుకున్నాడని.. ఏఐ యూనివర్సిటీ పెడతానన్న రేవంత్ ఆ విషయంలో ముందుకు సాగుతాడా అని ప్రశ్నించారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కన్నా మీ అనుముల ఇంటెలిజెన్స్‌ను నమ్ముకోవడమే మంచిదని.. వాళ్లిచ్చే బ్రీఫ్‌ను నమ్ముకుని నవ్వులపాలవుతున్నారన్నారు. అసలు %ూా×% కంచె గచ్చిబౌలిలో పుట్టిందా.. అక్కడ ఊర కుక్కలు జింకలను చంపింది %ూా×% సృష్టేనా అని ప్రశ్నించారు. లేనివి సృష్టించడం.. తప్పుడు ప్రచారాలు చేయడం కాంగ్రెస్, రేవంత్ రెడ్డికే అలవాటన్నారు. అసలు కంచె గచ్చిబౌలి విషయంలో రాజకీయాలు మాట్లాడలేదన్నారు. ఒకవైపు రాష్ట్రం నష్టపోతుంది.. జరిగిన అభివృద్ధి అంతా వెనక్కి పోతుందని.. దీనికి తోడు జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందని బాధ




తప్ప మరొకటి లేదన్నారు. చైనా, పాకిస్తాన్ యుద్ధాలకు ఇక్కడ %ూా×%కి సంబంధం ఏమిటని.. ఆ విషయం గురించి అనేక మంది మాతో చెప్పి నవ్వుకుంటున్నారని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. ఈ విషయంలో కోర్టుకు పోతమంటే వాళ్లకు చివాట్లు తప్పవన్నారు. జబ్బును గుర్తించకుండా మందులు వాడతామన్న తీరులా రేవంత్ పోకడ ఉందని.. సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ళ ఆలోచన మార్చుకోవాల్సిందన్నారు. యూనివర్సిటీనే మార్చుతామన్నా రేవంత్ లీకులు కూడా అనాలోచితమేనని.. అలాంటప్పుడు అసలు ఆ కొత్తగా యూనివర్సిటీ అనుకుంటున్న దగ్గరే 400 ఎకరాలు కూడా ఇచ్చుకోవచ్చుకదా అన్నారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని.. రేవంత్ ఇప్పటికైనా తెలివితక్కువ పనులు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సూచించారు.

# ‘హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడటం కాదు.. అది చేసిన కేసీఆర్ పుణ్యం’

**సిద్దిపేట:** కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని.. హైదరాబాద్‌లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. అన్ని రకాలుగా ప్రభుత్వాన్ని నిద్ర లేపే ప్రయత్నం చేశాం అంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం.. చిన్న కోడూరు మండలం చౌడారం గ్రామం వద్ద బిక్క బండకు వెళ్లే కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ..‘కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నేడు రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి బిక్క బండ గుట్టకు నీళ్ళు విడుదల చేయడం జరిగింది. గత ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో భూసేకరణ కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. ఇవ్వాళ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నాయి. రంగనాయక సాగర్ లో, కొండపోచమ్మ, మిడ్ మానేరు లో నీళ్ళు ఉన్నాయి. కక్షపూరితంగానే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కొత్తగా ఒక్క ఎకరం భూ సేకరణ చేయడం లేదు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి సిస్టం అంత రెడీ చేశారు. పంపు హౌస్‌లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ అన్ని రెడీగా ఉన్నాయి. కేవలం భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది ఉంది. కానీ, ఈ సంవత్సరం కాలంలో ఒక్క ఎకరా కూడా కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూసేకరణ చేయలేదు. చేయకపోవడం వల్ల చాలా చోట్ల కూడా రైతులు సొంత డబ్బులు పెట్టుకొని రైతులే



స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకొని నీళ్లు తీసుకున్న సందర్భం ఉన్నది. కొండెంగులకుంట, బిక్కబండ రైతులు అందరూ వస్తే.. స్వంత డబ్బులతో మిషన్లు పెట్టి.. స్వంత డబ్బులు పెట్టి, భూ సేకరణలో నష్ట పోతున్న వారికి డబ్బులు ఇచ్చి కాలువలు తవ్వి నీళ్లు అందిస్తున్నాం. ప్రభుత్వం పనిచేయట్లేదు. ప్రేమతో పని చేయాలి కానీ కక్షతో పని చేస్తున్నది. నిన్న కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడాను. పిల్ల కాలువలు తవ్వితే రైతులకు ఆయకట్టు పెరుగుతుంది. కనీసం 15, 20 కోట్లు భూసేకరణకు విడుదల చేయండి అని కోరాను. అసెంబ్లీలో కూడా కట్ మోషన్ ఇచ్చి నిరసన తెలపడం జరిగింది. అన్ని రకాలుగా ప్రభుత్వాన్ని నిద్ర లేపే ప్రయత్నం చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని. కోకాకోలా ఫ్యాక్టరీ కూడా కాళేశ్వరం నీళ్లు ఉండబట్టి వచ్చింది. రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది కాళేశ్వరం ప్రాజెక్టు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కుంగిన ఒకటో రెండో పిల్లర్లను మరమ్మతులు చేసి నీళ్ళు ఇవ్వాలని కోరుతున్న. కాంగ్రెస్ వచ్చాక ఖమ్మంలోని పెద్దవాగు, సుంకిశాల, %ూాదీజ% సౌరంగం, వట్టెం ప్రాజెక్టులు కూలిపోయాయి. కాళేశ్వరం అంటే మెగా ప్రాజెక్టు. కాళేశ్వరం ద్వారా సిద్ధిపేట నియోజకవర్గంలో 52 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నాం. ఇది కేసీఆర్ చేసిన పుణ్యం. హైదరాబాద్ లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు. సిద్ధిపేట ఒక్కటే కాదు ఎన్నో నియోజకవర్గాలకు నీళ్ళు అందుతున్నాయి. ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం ఆపి భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం’ అంటూ వ్యాఖ్యలు చేశారు.

## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతా

-మొదటిపేజీ తరువాయి

జరిపిన సంగతి తెలిసిందే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా, ఏపీకి నష్టమేమీ ఉండదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ స్పష్టం చేశారు. ఏపీ బేసిన్ బయట ప్రాంతాలకు కృష్ణా జలాలను ఏ మేరకు మళ్లిస్తోందని ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో అంతర్గత ఏర్పాటు ద్వారా 512 టీఎంసీలను ఏపీ వినియోగించుకుంటోందని వైద్యనాథన్ వివరించారు.

ఇందులో ఇతర బేసిన్‌లకు 323 టీఎంసీలను మళ్లిస్తోందని, కృష్ణా బేసిన్‌లో 189 టీఎంసీలను మాత్రమే వినియోగిస్తోందని తెలిపారు. ఢిల్లీలో జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్.తాళపత్ర సభ్యులుగా ఉన్న ట్రిబ్యునల్ ఎదుట తన వాదనలు కొనసాగించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 15–17కు ట్రిబ్యునల్ వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున తుది వాదనలను వినగా, మిగతా వాదనలను ఏప్రిల్ 15 నుంచి చేపట్టే విచారణలో వింటామని ట్రిబ్యునల్ పేర్కొంది.

## బీజేపీ బిఆర్ఎస్  లోపాయికారీ ఒప్పందం



-మొదటిపేజీ తరువాయి

మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం. బండి సంజయ్ లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్ కి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం అయినా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందని అవగాహన లేకుండా బండి మాట్లాడుతున్నారు. హెచ్ సీయూ అంశం ఉన్నత న్యాయ స్థాన పరిదిలో ఉంది. ప్రభుత్వం కమిట్ వేసింది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు బిల్లు పై నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను నయన భయానా బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్ గా నిలిచింది. సన్న బియ్యం బీజేపీ ఇస్తుంటే దేశం మొత్తం ఇవ్వచ్చు కదా?, సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయి’ అని స్పష్టం చేశారు.

## లబ్ధిదారులతో సీఎం రేవంత్ సహపంక్తి భోజనం

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం పంతంగిలో రేషన్ కార్డు లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. ఈ మేరకు మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి.. గతంలో దొడ్డు బియ్యం పెట్టినప్పుడు దళారులు, రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడేవారని, ఇప్పుడు సన్నబియ్యంతో ఆ పరిస్థితి లేదన్నారు. ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన రానున్న రోజుల్లో ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## రాష్ట్రానికే తలమానికంగా మంచిర్యాల అభివృద్ధి



**మంచిర్యాలక్రైం :** మంచిర్యాల నియోజకవర్గాన్ని రా ష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసా గర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనం తరం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 50కోట్లతో చేప ట్టిన ఆసుపత్రి పనులు పూర్తి చేశామన్నా రు. మరో 250 కోట్లు త్వరలోనే మంజూ రవుతాయన్నారు. మంచిర్యాల నియోజక వర్గాన్ని విద్య, వైద్య రంగాల్లో మారుతు న్న పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఆసుపత్రిని 2027 జూన్ కల్లా అందుబాటులోకి తెస్తామన్నా రు. ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ పాత విగ్రహం ఉన్న చోట కొత్తగా 12ఫీట్ల ఎత్తుతో పార్లమెంట్ నమూనాపై అంబే ద్కర్ విగ్రహాన్ని, మహాప్రస్థానాన్ని ఈ నెల 14న ప్రారంభిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను, నాయకుల ను ప్రజలు మర్చిపోయారన్నారు. అందు వల్లే బీజేపీ నాయకులు నియో జకవర్గం లోని దండేపల్లిలో చక్కర్లు కొడుతున్నార ని విమర్శించారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడం మానుకోవాలన్నారు. అయోధ్య నిర్మించిన ప్రాంతంలోనే ఓడిపోయినప్పటికీ బీజేపీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. మతం కాదు మానవత్వం ఉండాలని మతంకంటే మానవత్వమే గొప్పదన్నారు. అభివృద్ధి సంక్షేమాలనే తాను నమ్ముకు న్నానని ప్రజల రుణం తప్పకుండా తీర్చు కుంటానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తుండడంతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, భానేష్, బొలిశెట్టి కిషన్, దశరథం, కాటం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 06 :** కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని ఐలాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఆలస్యమైనప్పటికీ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి దీర్ఘకాలం ప్రజలకు మేలు చేసేలా ప్రణాళికలు ఉంటాయని భారతీయ జనతా పార్టీ తన పని తాను చేసుకుంటూ వెళుతుందని ఎలాంటి ప్రచారాలకు తావివ్వదని అవినీతి అక్రమాలకు చోటు ఇవ్వదని ఒక నాయకుడు ఎదిగాక తన కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వడానికి నిరాకరిస్తుందని ఈ పార్టీలో పార్టీని నమ్ముకుని జెండా మోసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చిరు మల్ల ధనుంజయ్, మాడవేణి నరేష్, సుధ వేణి మహేష్, మాచాపురం వెంకటేశ్వరరావు, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కలాల చందు, ఇందూరి తిరుమల వాసు, భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, పోతుగంటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, తులసి కృష్ణ, లక్ష్మీనారాయణ, ,రాజేష్, వెంకటరమణ, నిమిషకవి నవీన్, వెంకట్ రెడ్డి రాజు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఊరు వాడలా కళ్యాణం కమనీయం





**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 06:** కోరుట్ల పట్టణం పరిసర గ్రామాల్లో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాల్లో ఆదివారం శ్రీ రామనవమి పురస్కరించుకొని ఆది దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని శ్రీ సీతారామాలయంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో, అభయాంజనేయ స్వామి ఆలయంలో, ఆరవ వార్డు యకిన్ పూర్ లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. చిన్న పెద్ద ఆడ మగ అని తేడా లేకుండా ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారి కళ్యాణం కనులారా వీక్షించి అన్నదాన ప్రసాదం తీసుకుని సకల కష్టాలు తొలగి ఆరోగ్యం ధన సంపద సౌభాగ్యం కలగాలని వేద పండితుల చేత యఆశీర్వాదం తీసుకున్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం సాయంకాలం కోరుట్ల పట్టణ ప్రధాన వీధుల గుండా శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు మంగళహారతులు తో స్వామి వారికి స్వాగతం పలికి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 06 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో జీడిమెట్ల గాంధీ విగ్రహం వద్ద,సుచిత్ర చౌరస్తా మరియు అయోధ్య నగర్ లలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయశ్రీ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,గరిగే శ్రీనివాస్, నటరాజ్ గౌడ్,ఝాన్సీ,మాజీ డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, నార్ల కంటి ప్రతాప్, పెద్దింటి సాయిలు, రమేష్, బాబీ నీలా, ప్రసాద్ శర్మ, స్వామి, తిరుపతి, అరవింద్, ,ఎశ్వంత్, సతీష్, పాపయ్య కన్నా,దీపిక, సోనీ,వెంకు ,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, మహేష్ గౌడ్,నాగరాజు, మానస్,జాకీ, అంజయ్య, వీరేశం,వనజ ,నరేష్, వెంకట్ ,క్రాంతి, మనీష్ ,శ్రావణ్, రాజ్ కుమార్,వర్మ, ఈశ్వర్ ,శివ,వరుణ్ , ,చిన్న,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్గొండ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం




### భక్తి శ్రద్ధలతో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 06:** శ్రీ రామ నవమిని పురస్కరించుకొని మండలంలోని వాల్గొండ గ్రామ గోదావరి నది ఒడ్డున గల అతి పురాతనమైన ఆలయం శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజున సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాములకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి ఆద్యంతం భక్తి శ్రద్ధలతో కళ్యాణం జరిపించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ లు, బాజా బజంత్రీలు తో సీతమ్మ రామచంద్ర స్వామి కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణానికి కోరుట్ల నియోజక వర్గంలోని ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించి పులకించారు. కాగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండే ఆలయానికి బారులు తీరారు. సాంప్రదాయ వస్త్రధారణ లో ఆలయానికి వచ్చి పూజలు చేశారు. సీతారాముల ఆశీస్సులతో పాటు ఆంజనేయ స్వామి ఆశీస్సులు కూడా తీసుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొప్పాపూర్ పురాతన శివ కేశవ ఆలయాల అభివృద్ధికి మోక్షం

### శిథిలావస్థలో ఉన్న ఆలయాల మరమ్మతులకు ముందుకు వచ్చిన గ్రామస్తులు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఏప్రిల్ 06:** ఎల్లారెడ్డి పేట మండలంలోని పురాతన శివ కేశవ ఆలయాలు శిథిలావస్థలో ఉన్నందున ఆ ఆలయాలను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు నిర్ణయించారు. గత వెయ్యేళ్ల కు పైగా కాకతీయులు నిర్మించిన చెన్నకేశవ స్వామి, శివాలయాల లు మరమ్మతులు లేక శిథిలావస్థకు చేరుకున్నాయి గ్రామంలో అనేక ఆలయాలు ఉన్నా అతి పురాతన ఆలయాలు శిథిలావస్థకు చేరుకోవడం ,అట్టి ఆలయాల కు భక్తులు అంతంత మాత్రంగానే వస్తుండటం గ్రామస్థుల ను ఆలోచింప చేసింది. గతంలో ఈ ఆలయాల దుస్థితి పైన గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ రాజు ఆంధ్రప్రభ లో కథనాలు కూడా వ్రాయడం జరిగింది. అత్యంత ప్రాచుర్యం కలిగిన కేశవాలయం,శివాలయాలను అభివృద్ధి చేస్తేనే గ్రామంలోని ప్రజలు సుఖంగా వుంటారని కోరడంతో సుదీర్ఘ కాలం అనంతరం గ్రామానికి చెందిన కొందరు ఈ రెండు ఆలయాలను అభివృద్ధి చేయాలని,అవసరమయిన మరమ్మతులు చేసి ఆలయాలకు పూర్వ వైభవం తేవాలని భావించారు. దీంతో శిథిలావస్థకు చేరిన ఆలయాల అభివృద్ధికి మోక్షం లభించి నట్లయింది. ఆదివారం నవమి తిథి శ్రీరామ నవమి సందర్భంగా శివ కేశవ ఆలయాల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన పురోహితులు రాచర్ల విశ్వనాథ శర్మ శ్రీనివాస్ శర్మ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## మొగిలిపేట లో కమనీయంగా శ్రీ రాముని శోభా యాత్ర

### రామ నామ స్మరణతో మార్మోగిన పుర వీధులు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 06** :మండలంలోని మొగిలిపేట గ్రామంలో ఆదివారం రోజున సీత సమేత శ్రీ రాముని శోభాయాత్ర అత్యంత కమనీయంగా సాగింది. ముందుగా గ్రామంలోని హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు, మహిళలు మంగళ హారతుల నడుమ పాత హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభా యాత్ర గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ ఆద్యంతం భక్తి శ్రద్ధలతో, రామ నామ సంకీర్తనలతో సాగింది. శ్రీ రామ జయ రామ జయ జయ రామ, జై శ్రీరామ్ జై జై శ్రీరామ్, అయోధ్య రామ దశరథ రామ అంటూ నినాదాలు చేస్తూ ఆంజనేయ స్వాములు పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర సమయంలో వీధులన్నీ కాషాయం, రామ నామ స్మరణతో మార్మోగాయి. శోభాయాత్ర లో పాల్గొన్న స్వాములకు ఎక్కడికక్కడ ప్రజలు జలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్ పల్లి సీఐ ఇబ్రహీంపట్నం ఎస్సై లకు గణ సన్మానం



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఏప్రిల్ 06 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల వేముల కుర్తి గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం సంధర్భంగా వేములకుర్తి ఆలయానికి వచ్చిన మెట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్, ఇబ్రహీం పట్నం ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట లింబాద్రి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, బర్మా మల్లయ్య, దొనికేన రాజేష్,అంకతి రాజన్న, రాజరాపు దేవదాస్, అందుగుల నగేష్, పుప్పాల రాజేష్,గుడ్ల శ్రీధర్,పట్నం లక్ష్మన్, సాయి కుమార్, లంబాడి దాస్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేట నూతన పూజారి గా కూళ్ళ సిద్దులు (బయ్యా )




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 06** :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట బీరప్ప గుడి ఆవరణలో ఆదివారం కురుమలు నూతన పూజారిగా కూళ్ళ సిద్దులు (బయ్యా )ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కురుమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పూజారి కూళ్ళ సిద్దులు (బయ్యా )ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పూజారి కూళ్ళ సత్తయ్య, సాయిలు, మల్లయ్య, రాంనర్సయ్య, బుచ్చయ్య, సత్తయ్య, వెంకటేష్, సిద్దులు, వెంకటేష్, జహంగీర్, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా సీతారాముల కళ్యాణం







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 06:** సింగాపూర్ గ్రామంలో యువ నాయకులు వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి పంచోపనిషత్ ద్వారాభిషేకం వేద మంత్రలతో నిర్వహించారు అనంతరం ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మూల మూర్తికి కళ్యాణం నిర్వహించిన అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి కి కళ్యాణానికి ముస్తాబు అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై కళ్యాణాన్ని అర్చకులు వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై రాములవారి కళ్యాణాన్ని తిలకించించారు

## కట్లకుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఏప్రిల్ 06:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కట్లకుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆర్థో, జనరల్ హాస్పిటల్ (బొంబాయి) ఆధ్వర్యంలో డాక్టర్ టి విజయ్ రెడ్డి ఎం బిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్ జగిత్యాల వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు జగదీశ్వర్ రెడ్డి, భీమరాజు, రమేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ నూతి పెల్లి శంకర్, తాజా మాజీ ఎంపీటీసీ పన్నాల రాజేశ్వర్ రెడ్డి, కుంట నారాయణ, గడ్డం జలంధర్, ఎడుమల రాజేందర్, సురగంటి అంజిరెడ్డి, గడ్డం విజయ్, వంశీ, బిరుదు రాజు అశోక్ రాజు, ఏలేటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నయనానందకరంగా సాగిన శ్రీ సీతారాముల కల్యాణం


జనసంద్రంగా మారిన చెల్పూర్ రామాలయం



మార్మోగిన శ్రీరామ జయ రామ నినాదాలు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 06:** జగదానంద కారకుడు, జగదాభి రాముడి కల్యాణ వేడుక ఆదివారం చెల్పూర్ గ్రామంలోని రామాలయంలో వేద పండితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ వేద మంత్రోచ్ఛారణ ల మధ్య కన్నులపండుగగా సాగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఉదయం ఆలయంలో వేద మంత్రోచ్ఛారణ లు, మేళ తాళాలు, భక్తుల జయజయ రామ ధ్వనుల మధ్య ఉత్సవ మూర్తులను కల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ ఘట్టాన్ని కన్నులపండువగా నిర్వహించారు. గ్రామ నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి దేవదేవుడి కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించి పులకించారు. కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ దేవుడి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణ లతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మరియు ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ ,ఉదయమరి ఆదిత్య శర్మ, రామాలయం అర్చకులు శ్రీ రామా చార్యులు, శ్రీ హనుమాన్ ఆలయ అర్చకులు దామెర వెంకటాచార్యులు, దామెర కృష్ణమాచార్యులు భస్మాంగి శంకరయ్య గారు, దామెర వెంకటరమణాచార్యులు మరియు ప్రముఖ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం







- కమనీయం రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం
- స్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు
- ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- సీతారాముల వారికి ఒడి బియ్యాన్ని సమర్పించిన మహిళలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి ఏప్రిల్ 06**: జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ బాలంజనేయ స్వామి,ఎర్దండి లో నూతనంగా నిర్మించిన రామాలయం లో, వర్షకొండ లో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో , ఇబ్రహింపట్నం లో కోదండ రామాలయం లో ,అమ్మక్క పేట గ్రామంలో రామస్వామి గుట్ట ఆలయం లోని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఆలయ కమిటీ,గ్రామ అభివృద్ధి కమిటీ ల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు

ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక మండపంలో సీతారాముల వారి కళ్యాణం ఆలయం అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కళ్యాణం అనంతరం మహిళలు ఒడి బియ్యాన్ని సమర్పించుకున్నారు. అయా గ్రామాల్లో భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు.స్వామి వారిని ఆంజనేయస్వామి భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు పల్లకి సేవా, శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం ...పూజారి కుమారస్వామి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 06:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు, కొలనుపాక తదితర గ్రామాల్లో పార్టీ జెండాను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా బిజెపి పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపి పార్టీ తోనే సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ అని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటి కారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, నాయకులు అంకం రాజు, మిట్టపల్లి భాస్కర్, తెరల నరసింహులు, వద్దేపల్లి కిషన్, ఆవునూరి సాయినాథ్, సందీప్, ముదిగొండ సత్యనారాయణ, జూకంటి రవి, చింతకింది నాగరాజు, కట్ట అమరేందర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్, సిహెచ్ అనిల్, ఎలగందుల నాగరాజు, గౌతమ్ ఋషి, నీల అభిలాష్, జూకంటి స్వామి, చొప్పరి శేఖర్, కిషోర్ దూడల నాగేష్, జన్నె మైపాల్ దూడల ఎలేందర్ దూడల క్రాంతి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా వార్షికోత్సవం






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఏప్రిల్ 06:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా వార్షికోత్సవ వేడుకలను ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు, పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిధి జిల్లా విద్యా అధికారి రాము పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలు దాతల సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య ,తాజా మాజీ సర్పంచ్ చెక్క పల్లి అరుణ - రఘు మాజీ ఉప సర్పంచ్ బస్వరాజుల రాజు, కమ్మరి పేట్ మాజీ సర్పంచ్ పిట్టల లక్ష్మి -రాజారెడ్డి,దేశాయ్ పెట్ మాజీ సర్పంచ్ నాంచారి స్వప్న - రాజేందర్,నాంపల్లి నర్సయ్య,రాకేష్, రవి గౌడ్,రాజ బోస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## 'సింహం వచ్చేసింది'.. బుమ్రా రాకతో జోష్‌లో ముంబై ఇండియన్స్




ఐపీఎల్ 18వ సీజన్‌లో ఓటములతో సతమతం అవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు తీపి కబురు. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆదివారం జట్టుతో కలిశాడు. ఈ విషయాన్ని ముంబై ఫ్రాంచైజీ వెల్లడించింది. 'సింహం వచ్చేసింది. రాజుగా మళ్లీ తన సామ్రాజ్యాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. దాంతో, ఐదుసార్లు ఛాంపియన్ ముంబై మళ్లీ జోరు కొనసాగించడం పక్కా అని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. వెన్నునొప్పి కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో లేడు. దాంతో, ఈ పేస్ గన్ రాక కోసం యాజమాన్యం, అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఈ క్రమంలోనే కెప్టెన్ హార్దిక్ పాండ్యా, కోచ్ మహేల జయవర్ధనేలు బుమ్రా కమ్ బ్యాక్ గురించి హింట్ ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్నాడని త్వరలోనే జట్టుతో కలుస్తాడని మీడియాతో చెప్పారు. అనుకున్నట్టే నేషనల్ క్రికెట్ అకాడమీ అతడికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. ఏప్రిల్ 7న వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఈ యార్కర్ కింగ్ బరిలోకి దిగే అవకాశముంది.

**సీనియర్లు ఉన్నప్పటికీ..**

ఆనవాయితీ ప్రకారం వరుసగా 13వ సీజన్‌ను ముంబై ఇండియన్స్ ఓటమితో ఆరంభించింది. తొలి పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడింది. ఆ తర్వాత విజయంతో ఖాతా తెరిచినా.. మళ్లీ పరాజయం మూటగట్టుకుంది. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ వంటి సీనియర్లు ఉన్నప్పటికీ.. అనుభవజ్ఞుడైన బుమ్రా లేకపోవడంతో ముంబై బౌలింగ్ పదను తగ్గింది. పవర్ ప్లేలోనే వికెట్లు తీసి శుభారంభం ఇచ్చే ఈ యార్కర్ కింగ్ రాకతో ముంబై టీమ్ మరింత పటిష్ఠంగా మారనుంది.

## ఇళ్ళందకుంట ఆలయ

# అభివృద్ధికి కృషి చేస్తా - వోడితల ప్రణవ్

- పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రణవ్.
- జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన ఇళ్ళందకుంట.
- అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను అభినందించిన ప్రణవ్.
- కళ్యాణానికి వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ.




**షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ రూరల్ ప్రతినిధి ఎప్రిల్ 06**
అపర భద్రాద్రి గా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో..హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలుకగా అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.భక్తుల రామనామ స్మరణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలో రామయ్య తాళిబొట్టు కట్టారు. హుజురాబాద్ ప్రజలు సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలు చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీతో చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిధులు కేటాయిస్తామని తెలిపారు.

**భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ..**
కళ్యాణానికి వచ్చే భక్తులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రణవ్.వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం**
కళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయడం పట్ల జమ్మికుంట రైస్ మిల్లర్ల,కాటన్ ఇండస్ట్రీస్,పారబాయిల్డ్ రైస్ మిల్లర్లను ఇతర దాతలను అభినందించారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు.

# దిద్దుబాటా... ఇంకో పొరపాటా?

కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్రమించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సి టీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది. ఉస్మానియా యూనివర్సిటీకి ఉద్యమాల పుట్టినిల్లుగా పేరుండేది. ఉద్యమాల పర్యవసానంగా పుట్టిన యూనివర్సిటీ హైదరా బాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం. ఒక భావోద్వేగ పూరితమైన నేపథ్యం హెచ్‌సీయూ ఆవిర్భావానికి కారణమైంది. 1969, 1972 సంవత్సరాల్లో రెండు ఉధృతమైన ప్రత్యేక రాష్ట్ర ఉద్య మాలను తెలుగు నేల చూడవలసి వచ్చింది. ఆ ఉద్యమాలను చల్లార్చి ఉమ్మడి రాష్ట్రాన్ని కొనసాగించడం కోసం ఒక రాజీ ఫార్ములాగా ఆరు సూత్రాల పథకాన్ని కేంద్రం ముందుకు తెచ్చింది. అందులో ఒక అంశం హైదరాబాద్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు! విద్యారంగంలో వెనుకబాటుతనా నికి గురైన ప్రాంతంగా ఉన్న తెలంగాణలో ఒక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటు, రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు లభించే విధంగా దాన్ని కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఉభయతారకంగా ఉంటుందని భావించారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరమైంది. 32వ సవరణ ద్వారా 371వ అధికరణానికి 'ఈ' అనే సబ్‌క్లాజ్‌ను జోడించారు. పార్లమెంట్ ఒక చట్టం ద్వారా హైదరాబాద్‌లో ఒక 'సెంట్రల్' యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఈ క్లాజ్ అవకాశం కల్పించింది. ఆ మేరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయ చట్టం 1974ను పార్లమెంట్ ఆమోదించింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో గెజెట్‌లో ఈ చట్టాన్ని ప్రచురించారు. భారత రాజ్యాంగంలో 371వ అధికరణం కింద ప్రస్తావించిన ఏకైక విశ్వవిద్యాలయం హెచ్‌సీయూ మాత్రమే! అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారుగా 2,300 ఎకరాల భూమిని హైదరాబాద్ నగర కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గచ్చిబౌలిప్రాంతంలో కేటాయించింది. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడమో, లేక ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించడమో చేయలేదు. పూర్వపు హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో వాటిని ఆనుకొని ఉన్న ఇతర జిల్లాల్లో ఉన్న భూములన్నీ నవాబ్ సొంత భూములుగా ('సర్ఫెఖాస్'గా) పరిగణించేవారు. పోలీస్ యాక్షన్ తర్వాత 'హైదరాబాద్ స్టేట్' ఇండియన్ యూనియ న్‌లో విలీనమైంది. నైజాం... భూములన్నీ హైదరాబాద్ స్టేట్‌కు వారసత్వంగా లభించాయి. ఇందుకోసం మీర్ ఉస్మాన్ అలీఖాన్ జీవించి ఉన్నంతకాలం పెద్దమొత్తంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రాజభరణం చెల్లించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ నగరంలో డజన్లకొద్దీ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు ఈ భూముల లభ్యతే కారణం. హెచ్‌సీయూను ఒక ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగా మల చాలని కేంద్రం భావించినందు వల్ల అప్పటికి ప్రపంచ స్థాయిలో పేరున్న యూనివర్సిటీలను దృష్టిలో పెట్టుకొని వాటి స్థాయి లోనే భూములను కేటాయించాలని భావించారు. ఈ భూము లను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జీవోను కూడా విడుదల చేసింది. కాకపోతే భూముల రిజిస్ట్రేషన్ జరగలేదు. అటువంటిది అవసరమని కూడా నాటి యూని వర్సిటీ పాలకవర్గాలు భావించలేదు. హెచ్‌సీయూకు చీఫ్ రెక్టార్‌గా ఒక గౌరవ హోదా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పార్లమెంట్ చట్టపరంగానే కట్టబెట్టింది. కంచే చేను మేస్తుందని ఎవరు భావిస్తారు! అందువల్ల టెక్నికల్‌గా ఆస్తుల బదలాయింపు జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతి ష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్ర మించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సిటీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది.

మిగిలిన దాంట్లో 400 ఎకరాల భూమిని తాడూ బొంగరం లేని క్రీడా నిపుణుల పేరుతో బిల్లీరావు అనే వ్యక్తికి కారుచౌకగా చంద్రబాబు కట్టబెట్టారు. అదీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, కేబినెట్ అనుమతి కూడా లేకుండానే ఈ కేటా యింపులు జరిగాయి. ఈ నాలుగొందల ఎకరాలు చాలవని ఎయిర్‌పోర్టు సమీపంలో మరో నాలుగొందల యాభై ఎకరా లను కూడా కట్టబెట్టారు. ఆనాటికి దేశంలోని అతిపెద్ద స్కాముల్లో ఈ బిల్లీరావు భూబాగోతం కూడా ఒకటి. వెంటనే ఎన్నికలు రావడం, చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోవడం,తదనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డిప్రభుత్వం ఈ అక్రమ కేటాయింపును రద్దు చేయడం తెలిసిన విషయాలే! రద్దును సవాల్ చేస్తూ బిల్లీరావు కోర్టుల్ని ఆశ్రయించి ఇరవయ్యేళ్లపాటు వ్యాజ్యాన్ని నడిపాడు. రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగానే నిలవడంతో ఇరవయ్యేళ్ల తర్వాత గత సంవత్సరమే సుప్రీంకోర్టు తుది తీర్పునిస్తూ ఈ 400 ఎకరాలు ప్రభుత్వాని వేనని తేల్చేసింది. కేవలం టెక్నికల్‌గానే ప్రభుత్వ భూములు అనుకోవాలి. యూనివర్సిటీకి ఈ భూములను కేటాయించి నట్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శి రామచంద్రారెడ్డి యూనివర్సిటీ అధికారులకు 1975లోనే ఫిబ్రవరి 21న డీఓ లెటర్ ద్వారా కమ్యూ నికేట్ చేశారు. 2,300 ఎకరాలు కేటాయించినట్టు అందులో స్పష్టంగా పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు గానీ, ఆ రోజుల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి కాంపౌండ్‌వాల్ కట్టించింది. ఇక్కడ తలెత్తుతున్న కీలకమైన ప్రశ్న ఏమిటంటే, రెండు ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఏర్పడిన యూనివర్సిటీ ఇది. పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చట్టాన్ని చేసి ఏర్పాటుచేశారు. రాజ్యాంగంలో పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భూముల్ని కేటాయించింది. ఈ భూముల్ని అకడమిక్ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వమే షరతు కూడా విధించింది.

ఆ షరతును ఉల్లంఘించడానికి రాష్ట్ర ప్రభు త్వమే సిద్ధపడటం, అమ్ముకోవడానికి కూడా తెగించడం చెల్లు బాటయ్యే విషయాలేనా? నైతికంగానే కాదు, న్యాయపరంగా కూడా! విశ్వవిద్యాలయ వ్యవహారాల్లో రాష్ట్ర ప్రభుత్వం తప్ప స్టేక్ హోల్డర్లు ఇంకెవరూ లేరా?కోర్టు తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఈ భూముల్ని తాకట్టు పెట్టి పదివేల కోట్లు అప్పు తీసుకున్నదట! ఇప్పుడు వేలానికి సిద్ధపడింది. ఈ 400 ఎకరాల్లో పర్యా వరణ విధ్వంసం జరుగుతున్నదన్న వార్తలు వ్యాపించడం, హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు దిగడంతో ఇది జాతీయ సమస్యగా మారింది.

ఈ నాలుగొందల ఎకరాల పరిధిలోని దట్టమైన పొదలు స్క్రబ్ అడవిగా అల్లుకున్నాయి. మంజీరా బేసిన్‌లో ఎత్తయిన ప్రాంతంలో ఉన్నందువల్ల ఇక్కడి కుంటల్లో చేరిన నీరు చుట్టుపక్కల ప్రాంతాల్లోని భూగర్భ జలాలకు ఊపిరిపోస్తున్నాయని చెబుతున్నారు. హెచ్‌సీయూ వెబ్‌సైట్ లోనే ఇక్కడున్న బయో డైవర్సిటీ గురించి అధికారికంగా పొందు పరిచారు. వంద ఎకరాల్లో బయో డైవర్సిటీని ధ్వంసం చేశారన్న వార్తలను అధికారికంగా రూఢి చేసుకున్న తర్వాతనే సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా స్పందించింది. ఏప్రిల్ 16వ తేదీ లోగా నివేదికను ఇవ్వాలని రాష్ట్ర సీఎస్‌ను ఆదేశించింది. న్యాయ స్థానం జోక్యంతో ప్రస్తుతం సద్దుమణిగినట్టు కనిపిస్తున్నా,ఎంపిక చేసుకున్న పత్రికల్లో వస్తున్న లీకు వార్తలు కొత్త కలవరాన్ని కలిగిస్తున్నాయి.

400 ఎకరాలే కాదు, మొత్తంరెండువేల ఎకరాల్లో 'ఎకో పార్క్'ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నదనీ, ఇందుకోసం సెంట్రల్ వర్సిటీకి ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాలు కేటాయించి, అక్కడికి తర లిస్తారనీ ముందుగా ఒక తెలుగు పత్రిక రాసింది. దానికి ప్రభుత్వ అనుకూల పత్రికగా పేరున్నది. ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ఖండనా రాలేదు. రెండోరోజు ఒక జాతీయస్థాయి ఇంగ్లిష్ పత్రికలో మరింత ప్రముఖంగా, సమగ్రంగా అదే వార్త వచ్చింది. ఎవరూ ఖండించలేదు. అధికారికంగా ప్రకటించనూ లేదు. ఇటువంటి వార్తల్నే జనం పల్స్ తెలుసుకోవానికి ప్రయో గించే 'లీకు వార్త'లంటారు. నిజంగా ప్రభుత్వానికి అటువంటి ఉద్దేశం ఉన్నదా? వేలానికి అడ్డుపడ్డ సెంట్రల్ వర్సిటీ విద్యా ర్థులపై కోపమా? వాళ్ల మీద కోపంతో యూనివర్సిటీ స్థాయిని తగ్గించాలనుకుంటున్నారా? వాళ్లదేముంది. రెండు మూడేళ్లు చదువుకొని వెళ్లిపోతారు. నిజంగానే సెంట్రల్ వర్సిటీని వంద ఎకరాల్లోకి పంపించే ఉద్దేశం ఉంటే మాత్రం దాని స్థాపిత లక్ష్యాలను అవహేళన చేసినట్టే అవుతుంది. ఒక తప్పును దిద్దు కోవడానికి మరో తప్పు చేసినట్టవుతుంది. ప్రతిష్ఠాత్మకమైన కేంద్రీయ విశ్వవిద్యాలయంతో ఫుట్‌బాల్ ఆడుకునే హక్కు, అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయా అనే సంగతి కూడా తేలవలసి ఉన్నది.

# ఆ తర్వాత ప్రవేశాలకు నో చాన్స్.. కొత్త నిర్ణయంతో అడ్మిషన్లు తగ్గే అవకాశం


**హైదరాబాద్ :** 'సీట్లు ఎక్కువ.. చేరే వారు తక్కువ. ఏటా 50శాతంలోపే అడ్మిషన్లు. 50కిపైగా కాలేజీల్లో సున్నా అడ్మిషన్లు' వాస్తవ పరిస్థితులిలా ఉంటే డిగ్రీ ఫస్టియర్ అడ్మిషన్ల విషయంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నది. ఇది వరకు నాలుగైదు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించగా, ఇక నుంచి రెండు విడతలకే పరిమితం చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ డిగ్రీలో ప్రవేశాలకు అవకాశం కల్పించొద్దని పేర్కొంది. శుక్రవా రం జరిగిన వైస్‌చాన్స్‌లర్ల సమావేశంలో డిగ్రీ అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయగా, జూన్ 16 నుంచే ఫస్టియర్ క్లాసులు ప్రారంభించాలని నిర్ణయించారు. 2024-25లో ఫస్టియర్‌లో 4,57,704 సీట్లుండగా, 1,96,442 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశాలు పొందారు. 2.61లక్షల సీట్లు మిగిలాయి. చాలా కాలేజీల్లో 10-15 మంది మాత్రమే చేరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు లేక కునారిల్లుతున్నాయి. నాలుగైదు విడతల్లో అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తేనే ఇలా ఉంటే.. మరీ రెండు విడతల్లోనే పూర్తిచేస్తే అడ్మిషన్లు మరింత తగ్గిపోయే ప్రమాదమున్నది. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు జూలైలో విడుదలవుతాయి. ఎప్‌సెట్



కౌన్సెలింగ్ పూర్తికావాలంటే జూలై గడిచిపోతుంది. జేఈఈ కౌన్సెలింగ్ తర్వాత మరో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. బీ ఫార్మసీ కౌన్సెలింగ్ ఆగస్టు, సెప్టెంబర్‌లో పూర్తవుతుంది. మరీ జూన్‌లోనే డిగ్రీ ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తిచేస్తే బీటెక్, బీ ఫార్మసీ, లా కోర్సులు, ఐఐటీలు, ఎన్ఐటీల్లో సీట్లు రాని, సప్లిమెంటరీ విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిందేనా..? అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి.

## వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు?

గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా..
ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి
ప్రభుత్వం ఆదేశం.. రంగంలోకి ఇంటెలిజెన్స్



**హైదరాబాద్ :** 'మన ప్రభుత్వం గురించి.. పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు? వాళ్లను కట్టడి చేయడం ఎలా? గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది? తక్షణమే తెలుసుకోండి..' అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది. 'బుజ్జగిస్తారో.. భయపెడతారో.. ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది' అంటూ కిందిస్థాయి హోంగార్డు, కానిస్టేబుళ్ల వరకూ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమై న ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికే స్టేషన్ల పరిధిలోని గ్రామాలపై కానిస్టేబుళ్లు, హోంగార్డులు వాట్సాప్ గ్రూపుల వేటలో నిమగ్నమైనట్టు తెలిసింది.

**'అన్నా.. మీ గ్రూప్‌లలో యాడ్ చేయండి..'**
గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. 'మీ గ్రామంలో ఎన్ని వాట్సా ప్ గ్రూపులు ఉండొచ్చు. పార్టీల గ్రూపు లు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూప్ లు, ఇంటిపేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఎన్ని ఉన్నాయి? వాటి అడ్మిన్‌లు ఎవరు? కొంచెం వివరాలు చెప్పండన్నా.. వాటిల్లో మమ్మల్ని కూడా యాడ్ చేయండి' అంటూ పోలీసులు బతిమాలుకుంటున్నట్టు తెలిసింది. గ్రా మాలు, పట్టణస్థాయి, రాష్ట్రస్థాయి గ్రూపు ల్లో ఏమేం జరుగుతున్నదో తెలుసుకునే బాధ్యతను ఆయా స్టేషన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భుజాన వేసుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో త్వరగా చేరడానికి మండలస్థాయి, గ్రామస్థాయిలోని కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని పరోక్షంగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

**టార్గెట్ 3 లక్షల గ్రూపులు..?**
తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా.. వాటికి ఆవాస గ్రామాలు కలిపి 13వేల పైచిలుకు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో గ్రామంలో కనీసం విలేజ్ గ్రూపు-1, కులాల వారీగా-8, పార్టీల గ్రూపులు -4, మతాల వారీగా %-% 2, ఇంటిపేరిట- 5-10, దావత్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్-2-5 వరకు మొత్తంగా 20 వాట్సాప్ గ్రూప్‌లున్నాయి. ఇక నగరాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లోని వార్డుల వారీగా గ్రూపులు, నిరుద్యోగుల గ్రూపులు, విద్యా సమాచారం గ్రూపులు, జర్నలిస్టుల గ్రూపులు, దినపత్రికల గ్రూపులు, ఆఖరికి డ్రంక్ అండ్ డ్రైవ్ గ్రూపులు మొత్తం కలిపితే.. సుమారు 5.50 లక్షల పైగానే ఉంటాయని పోలీసుశాఖ అంచనాకు వచ్చినట్టు సమాచారం. వీటిల్లో కనీసం 3 లక్షల గ్రూపుల్లోని సమాచారం హెడ్ ఆఫీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పెద్దలు నిర్దేశించినట్టు తెలిసింది.

## అన్న వచ్చిండంటే.. తమ్ముళ్లకు పండగే..




**పాపన్నపేట(మెదక్):** మెతుకుసీమ గులాబీ దళంలో పట్టు సాధించడానికి 'కంఠప్ప' పావులు కదుపుతున్నాడు. మెదక్ అసెంబ్లీ టికెట్‌పై కన్నేసిన ఆయన మొదట జిల్లా అధ్యక్ష పదవిపై ఆశలు పెంచుకుంటున్నాడు. ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ అనంతరం పార్టీ సంస్థాగత ఎన్నికలపై దృష్టి పెడతారన్న సంకేతాల మేరకు ఆయన గులాబీ సైనికులను మచ్చి క చేసుకునే పనిలో పడ్డాడు. ఈక్రమంలో పాపన్నపేట మండల నాయకులకు వేసవి టూర్ ఆఫర్ చేశాడు. త్వరలోనే విహారయాత్రకు తరలివెళ్లేందుకు తమ్ముళ్లు తెగ ఆరాట పడుతున్నారు.

**అక్కను మరిచి.. అన్న పంచన చేరి**
ఇంత వరకు అక్క మాట జవ దాటని వీర విధేయులు సైతం.. కంఠప్ప పంచన చేరుతున్నారు. పాపన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో ముఖ్యులైన పంచ పాండవులు. గ్రూపు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడల్లా వెంట తిరిగిన తమ్ముళ్లకు సాయంత్రం ఆయన విందు ఇచ్చి మచ్చిక చేసుకుంటున్నాడు. ఈనెల 1న గాంధారిపల్లిలో భారీ విందు ఏర్పాటు చేసి తమ్ముళ్లను ఖుషీ చేశాడు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ సంపాదించగలిగతే కాంగ్రెస్‌లో ప్రస్తుతం క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న తన మాజీ అనుచరులు తనకు మద్దతు ఇస్తారన్న నమ్మకం ఆయనలో కనిపిస్తుంది. ఎమ్మెల్యే టికెట్ కోసం గత ఏడేళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆయన భారీగా ఖర్చు చేస్తున్నాడు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడానికి తన వంతు ప్రయత్నం చేసి విఫలుడయ్యాడు. పరాజయ భారంతో అక్క కొంత కాలం మౌన దీక్ష పాటించింది. అయితే ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన కంటూ బలమైన కేడర్‌ను తయారు చేసుకునే పనిలో పడ్డాడు. ఈ పరిణామాన్ని సునిశితంగా గమనిస్తున్న అక్క పార్టీ అధ్యక్ష పదవిని బీసీకి కట్ట బెట్టాలనే డిమాండ్‌తో కంఠప్పకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఏడుపాయల జాతరలో రథోత్సవానికి ఇద్దరు నాయకులు కలసి వస్తారని, పార్టీవర్గాలు సమాచారం ఇచ్చాయి. ఈ మేరకు ఒక వర్గం నాగ్సాన్‌పల్లిలో.. మరోవర్గం లక్ష్మీనగర్‌లో సేద దీరాయి. కానీ ఏం జరిగిందో ఏమో గాని మొదట అక్క కొంత మంది నాయకులతో కలసి విడిగా ఏడుపాయలకు వచ్చారు. ఆమె వెళ్లిన కొంత సేపటికి అన్న వెంట అధిక సంఖ్యలో గులాబీ నాయకులు తరలివచ్చారు. ఒకే పార్టీలో నెలకొంటున్న వర్గ విభేదాలు రోజు రోజుకు ముదిరి పాకాన పడుతున్నాయి. ఈ ఇద్దరు పార్టీ నాయకులు ఎక్కడా ఎదురు పడకుండా చూసుకుంటున్నారు. ఒక వేళ కనిపించినా ఎడముఖం.. పెడముఖం అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలు పార్టీకి నష్టం చేకూర్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.






## కాబోయే భార్యతో అక్కినేని అఖిల్.. పెళ్లి కళ వచ్చేసిందా?

టాలీవుడ్‌లో అక్కినేని హీరో అఖిల్ ఏజెంట్ మూవీ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. 2023లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవలే ఓటీటీలోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో ఓటీటీ రిలీజ్ కూడా ఆలస్యమైంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. అఖిల్ ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురవుతున్నారు. అయితే త్వరలోనే అఖిల్ బర్త్ డే సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ ఇప్పటికే ట్విటర్ ద్వారా హింట్ ఇచ్చాడు. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. అఖిల్ త్వరలోనే వివాహబంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన ప్రియురాలు జైనాబ్ రావ్‌జీతో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలోనే పెళ్లి పీటలెక్కుతారని టాక్ వినిపించింది. కానీ అలా జరగలేదు. దీంతో మరోసారి టాలీవుడ్‌లో అఖిల్ పెళ్లి ఎప్పుడనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో త్వరలోనే పెళ్లి చేసుకోబోయే అఖిల్, జైనాబ్ జంటగా కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సందడి చేశారు. ఇది చూసిన నెటిజన్స్.. చూడ ముచ్చటగా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వీరి పెళ్లి పనులతో బిజీగా ఉన్నారేమో అంటూ పోస్టులు పెడుతున్నారు. వీరిద్దరు జంటగా వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అఖిల్ పెళ్లిపై చర్చ మొదలైంది. అయితే ఈనెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లారా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

## పాండ్య రూమర్ గర్ల్‌ఫ్రెండ్ జాస్మిన్ వలియా అదిరిపోయే ఫోటోలు



## వయసు మర్చిపోయి 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? హీరోయిన్ రిప్లై ఇదే!



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హృదయపూర్వం. ఫిబ్రవరిలో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఇందులో మాళవికా మోహనన్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల ఆమె సెట్‌లో దిగిన పలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మోహన్‌లాల్‌తో కలిసి చిరునవ్వులు చిందిస్తున్న ఫోటో కూడా ఉంది. హృదయపూర్వం ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఒక సినిమా కంప్లీట్ చేసుకుని మరో సినిమా చేస్తున్నప్పుడు కొత్తగా ఫ్రెండ్స్ అవుతారు. లేదంటే మంచి సహనటుల్లా ఉంటారు. కానీ కొన్నిసార్లు మాత్రమే అంతా ఒకే కుటుంబంలా అనిపిస్తుంది. ఈ సినిమా సెట్‌లో నాకు అలాగే అనిపించింది. నాకెంత సంతోషంగా ఉందో! మోహన్‌లాల్ సర్, సత్యన్ సర్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఇలాంటి గొప్పవారితో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని రాసుకొచ్చింది. ఇది చూసిన ఓ వ్యక్తి వీరిని తప్పుపడుతూ కామెంట్ చేశాడు. 65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణం.. ఈ ముసలి హీరోలు వారి వయసుకు సంబంధం లేని పాత్రల్ని పోషించేందుకు ఎందుకంత ఆసక్తి చూపిస్తారో అర్థం కాదు అని రాసుకొచ్చాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. సినిమాలో అతడు నన్ను ప్రేమిస్తాడని నీకెవరు చెప్పారు? నీకు నువ్వే కథలు అల్లేసుకుని ఏది పడితే అది మాట్లాడకు. నువ్వేదో ఊహించుకుని అవతలివారిని నిందించకు అని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. ఈ కామెంట్స్‌ను తర్వాత డిలీట్ చేసినట్లు తెలుస్తోంది.



## విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో టబు.!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు పోకిరి, దేశముదురు, అమ్మనాన్న ఓ తమిళ అమ్మాయి వంటి బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్‌తో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టబుకి నెగటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రను పూరి ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై టబు కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అనీల్ రావిపూడికి అలాంటి ఫోబియా ఉందా.. చచ్చిపోతానేమోనని భయం



రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అనీల్ రావిపూడి. ఇప్పటి వరకు ఆయన తీసిన సినిమాలలో ఒక్క ఫ్లాప్ లేదు. సంవత్సరాలు కాకుండా రోజులలోనే చిత్ర షూటింగ్ పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. అనీల్ రావిపూడి అంటే కామెడీ చిత్రాలకి కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు మారింది. జనాల పల్స్‌ని పట్టిన అనీల్ నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఆధారంగా సినిమాలు తెరకెక్కించి మంచి హిట్స్ అందుకుంటున్నాడు. చివరిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పెద్ద హిట్ కొట్టాడు. ప్రస్తుతం చిరంజీవి మూవీకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ మే తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పుడు అనీల్ రావిపూడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తుంది. అనిల్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఫ్లైట్ ఫోబియా ఉందని , . విమానం ఎక్కినప్పుడల్లా అది కూలిపోయి చచ్చిపోతాననే భయం తీవ్రస్థాయిలో ఉండేదని చెప్పారు. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆకాశంలో ఉండే గాలి వేగానికి విమానం ఎక్కడ సముద్రంలో కూలిపోతుందో లేదంటే గాల్లోనే ఎక్కడ క్రాష్ అవుతుందో అని భయపడేవాడట. ఆ కారణంగా కొన్నిసార్లు ఫ్లైట్ ఎక్కకపోయేవాడట. తొలిసారిగా 2009లో ఫ్లైట్‌లో ఆస్ట్రేలియా వెళ్లినట్టు చెప్పిన అనీల్ ఆ తర్వాత చాలా ఏళ్లు అసలు విమానం ఎక్కలేదని చెప్పారు. ఫ్లైట్ ఫోబియాతో అనేక ఇబ్బందులు పడ్డానని కాని చివరికి తనకు తానే ఆ భయాన్ని ఓవర్‌కమ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ ఫోబియాని పోగొట్టుకునేందుకు గాను ఎక్కువగా పుస్తకాలు చదవడం, అసలు విమానం కూలిపోయేందుకు ఎంత శాతం అవకాశం ఉందని గూగుల్‌లో వెతికేవాడట. అయితే కూలిపోవడంకి అవకాశం 0.9 శాతం మాత్రమే అని తెలుసుకున్నాను. టర్బులెన్స్ వల్ల విమానానికి ఏదైనా ప్రమాదం జరిగితే అది క్రాష్ కాదని తెలుసుకున్నానని, ఆ తర్వా తనకు ధైర్యం వచ్చిందని అన్నారు. భయాన్ని పోగొట్టుకునేందుకు రెగ్యులర్‌గా ఫ్లైట్‌లలో ప్రయాణించినట్లు చెప్పుకొచ్చారు. కొన్నిరోజులైతే ఉదయం ఒక విమానం, సాయంత్రం ఒక విమానంలో ట్రావెల్ చేసినట్లు తెలిపారు. అలా నెమ్మదిగా ఆ ఫోబియాని అధిగమించి ఇప్పుడు హ్యాపీగా విమానం ఎక్కుతున్నట్లు దర్శకుడు అనిల్ చెప్పారు